# బతుకమ్మ

1 అక్టోబర్ 2023

index

## లోపలి కమ్మల్లో..

### కవర్ స్టోరీ




| | |
|---|---|
| మాటే మంత్రం! | 8 |
| ఇక్కడ అనాథ.. | 5 |
| నయా మాల్.. | 7 |
| కథ.. | 16 |
| జాయ సేనాపతి.. | 22 |






13


Tea Tales

## మీసాల టీ కప్పు



**నూనూగు** మీసాలు నూత్న యవ్వనానికి ప్రతీకలు. గుబురు మీసం గుబులు పుట్టిస్తే.. కోర మీసం కోరికలు రేపుతుంది. 'మెలిపెట్టి నిలబెట్టు మీసాల రోసాలు గగన మండలమందు కాలుదువ్వ' అని మీసం మీద మహాకవి శ్రీశ్రీ విసిరిన సీస పద్యంలోని ఈ పాదం మూంఛ్ ఊంచాయీని వెలిబుచ్చుతుంది. తేనీటి కథలంటూ.. ఈ మీసాల గోలేంటి గోపాలా? అంటారేమో! మెలి తిరిగిన మీసాలపై నిమ్మకాయలు నిలబెట్టినంత వీజీ కాదు... సదరు మీసాల రాయుళ్లు టీ తాగడం! సంపెంగ నూనెతో పెంచి పోషించిన ఒత్తయిన మీసాలను తేనీటి సేవన వేళ కాపాడుకోవడం సవాలే! అందుకే, మీసాల బాబులను ఈ కష్టం నుంచి గట్టెక్కించేందుకు 18వ శతాబ్ది చివర్లో ముస్టాచ్ టీ కప్పులు అందుబాటులోకి వచ్చాయి. ఆ రోజుల్లో మగరాయుళ్లు మీసాలను పరపతికి చిహ్నంగా భావించేవాళ్లు. అవి మెరిసిపోయేలా రంగులూ అద్దేవాళ్లు. మైనం రుద్ది మీసాల కొసలను కొడవళ్లలా నిలబెట్టేవాళ్లు. అలా మీసకట్టుతో కనికట్టు చేసే దొరబాబులు టీ అంటే గజగజ వణికిపోయేవాళ్లు. కప్పులోని తేనీరు తగిలితే మీసాల నిగారింపు నీరుగారిపోతుందన్నది వాళ్ల భయం! ఈ అసౌకర్యాన్ని అర్థం చేసుకున్న హార్వే ఆడమ్స్ అనే కుమ్మరి టీ కప్పులో పెద్ద మార్పునే తీసుకొచ్చాడు. మీసాలు టీని తాకకుండా, కప్పు లోపల పైభాగంలో ఒక ప్రత్యేక నిర్మాణం చేశాడు. టీ తాగుతూ కప్పు పైకి అన్నా.. అడ్డుగా ఉన్న నిర్మాణం మీసాలను అదిమిపట్టేది! ఆ అడ్డంకి మధ్యలో ఉన్న చిన్న మార్గం ద్వారా తేనీరు సులభంగా నోటికందేది. ఇంకేముంది ముస్టాచ్ టీ కప్పులకు గిరాకీ అమాంతం పెరిగింది. లండన్‌లో మొదలైన ఈ టీ కప్పుల అలజడి.. యూరప్ అంతా వినిపించి, అమెరికాకూ చేరుకుంది. 1910 వరకు వీటికి ఆదరణ కొనసాగింది. ఆ తర్వాత సేఫ్టీ రేజర్ (షేవింగ్ కిట్)ను సొంతంగా ఉపయోగించుకునేలా అనేక మార్పులు చోటుచేసుకోవడంతో మోవిపై ముసరకుండా మీసాలకు కోతలు పడ్డాయి. ముస్టాచ్ టీ కప్పుల వినియోగం గణనీయంగా తగ్గింది. ఆన్‌లైన్ అంగట్లో ఇంకా ఈ కప్పులు అందుబాటులో ఉన్నాయి.

### టీకా తాత్పర్యం

తేనీరు ఆత్మను, శరీరాన్ని సమన్వయం చేస్తుంది. అలసటను తొలగిస్తుంది. ఆలోచనలను పురిగొల్పుతుంది.

■ **లు జీ, చైనా గురువు**

### మేట్ టీ

నార్త్ అమెరికాలో హెర్బ్ మేట్ మొక్కలు పెరుగుతాయి. తేయాకు జాతికి చెందని ఈ మొక్కల ఆకుల్లో కెఫీన్ ఉండటంతో ఉష్ణోదకం తయారీలో వీటిని వినియోగిస్తుంటారు. మేట్ టీ పొడి ఆన్‌లైన్ మార్కెట్‌లో దొరుకుతుంది. దీంతో ఉష్ణోదకం తయారీకి మేట్ గార్డ్ పేరుతో ప్రత్యేక కప్ కూడా ఉంటుంది. చేయాల్సిందలా ఈ కప్పులో మేట్ పొడి లేదా ఆకులు వేసి.. సరిపడా నీళ్లు పోసి బాగా షేక్ చేయాలి. కాసేపయ్యాక స్ట్రా లాంటి గొట్టంతో ఆ ద్రావణాన్ని జుర్రుకోవడమే! రోగనిరోధక శక్తిని పెంచడంలో మేట్ టీ మేటిగా పని చేస్తుందట.

ఈ సంచికపై మీ అభిప్రాయాలను మాకు తెలియజేయండి.


**పోస్టు ద్వారా**

**బతుకమ్మ, నమస్తే తెలంగాణ, 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.**

**ఈ-మెయిల్ :** sunmag@ntnews.com